ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಳಿ

6ನೇ ಅಡ್ಡ ರಸ್ತೆ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560003

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

Malleshwaram, Bengaluru-560003

2025-26 ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ

S.S.L.C MODEL ANSWER PAPER-2 - 2025-26

ವಿಷಯ: ಪ್ರಥಮ ಭಾಷೆ - ತೆಲುಗು

Subject: First Language – TELUGU

ಸಮಯ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು]. **ವಿಷಯದಕೋಡ್ : 04-L**

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100. **Subject Code: 04-L**

CCE-RF : ಶಾಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು / Regular Fresh

ప్రశ్నల సంఖ్య	ప్రశ్నానుసార మౌల్యమాపనం	అంకములు

I . సరైన జవాబును ఎన్నుకొని రాయడం: (ప్రతి జవాబుకు ఒక మార్కు) **6XI=6**

1. బి). గుణ సంధి.

2. ఎ). ద్వంద్వ సమాసం.

3. ఎ). అంబరం.

4. డి). గుడి.

5. బి). త్రికములు.

6. ఎ). ప్రథమా విభక్తి.

II. పద సంబంధాలు రాయడం:(ప్రతి జవాబుకు ఒక మార్కు) **4X1= 4**

7. విశేషణము.

8. రక్కసులు.

9. అపవిత్రం.

10. ఆవు.

III. ఒక వాక్యంలో జవాబులు రాయడం: (ప్రతి జవాబుకు ఒక మార్కు) **7X1= 7**

11. గంగా స్నానం పాపాలను పోగొడుతుంది.

12. ఇందు బింబానన ముఖం పై చికటి కస్తూరి బొట్టు పెట్టింది.

13. సర్వ సుఖదుఃఖములకు మూలకారణం ధనము.

14. కల్పన జన్మస్థలం హర్యానాలోని ముల్టాన్ జిల్లా కర్నాల్ గ్రామం.

15. ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి.

16. రేపు మీద చూపు ఉన్నది ఒక్క యువతకు మాత్రమే.

17. తల్లి దాస్య విముక్తికై అమృతం తెచ్చి ఇచ్చినది గరుత్మంతుడు.

IV. మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయడం: **10X2=20**

(ప్రతి జవాబుకు రెండు మార్కులు)

18. తుంగభద్రా నది ,ఆంధ్ర భూమాత నడుమున అలంకరించుకున్న బంగారు

మొలనూలుగా అలరుచున్నది. హంపి ,దాని కొలికిపూసలాగా భావింప

బడుతూ అందంగా ఉన్నది.

19. కర్ణుడు తన హృదయం ఒక కొండవాగు వలే వేగంగా ప్రవహించగా పొంగిపోయి ఆనందమనే సమాధిలో ప్రశాంతమైన మనసుతో ఆ మధుర క్షణంలో శాశ్వతమైన ,అపారమైన ఆనందాన్ని అనుభవించాడు

20. చీకట్లు నల్లని కాంతులతో భూమి మీద అడుగు పెట్టాయి. నిశ అనే స్త్రీ భుజాల మీద ఎక్కి శిరస్సు మీద నిలబడి, నక్షత్రాలనే స్త్రీల చెక్కిళ్లను స్పురుశించి, ఆకాశంలోకి పాకి ,చంద్రుని తాకి , కొండలలోకి దూకగా, మెల్లగా భూమి మీద చీకట్లు అడుగుపెట్టాయి.

21. "వాణి నా రాణి "అని సగర్వంగా చెప్పుకొన్న కవి పిల్లలమర్రి పినవీరభద్రుడు. ఆయన రచనలు జైమిని భారతం, ' శృంగార శాకుంతలం'.

22. నియమబద్ధమైన జీవితమును గడుపు వానికి, మితవ్యయము అప్రయత్నముగా సిద్ధించును. ఇంద్రియ నిగ్రహము ,సంతృప్తి ,సక్రమ జీవన విధానమును ఎవ్వడలవరచుకొనునో వాడే మితవ్యయము పాటింపగలడు.

23. స్వయం ఉపాధిలోని దశలు మూడు.

    1. ఆదాయ ఉత్పత్తి.
    2. సొంత ఉద్యోగం.
    3. వాణిజ్య విధానం.

24. బాహ్య శరీరం, అంతఃశరీరం, బుద్ధి ,మనస్సు ,ఆత్మ అనేవి ఉత్తరోత్తర బలియాలు.

25. ప్రపంచంలో ఎంతోమంది సామెతల్ని సేకరించి, సంకలనాలను ప్రచురించారు, గ్రీకు సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొట్టమొదటి శాస్త్రీయ సంకలన కారుడని ప్రఖ్యాతి చెందాడు.

26. వృద్ధులైన తల్లిదండ్రులకు ఎంతో జీవితానుభవం ఉంటుంది. ఏ కష్టానికి ఎలా స్పందించాలి?

ఏ సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలి ? ఏ పాటకు ఏ తాళం వేయాలి ?అనే సమస్త విషయాలు

వారికి అనుభవైకవేద్యాలు . వారి సలహాలు ,ఆదేశాలు ఎంతో విలువైనవి. అందుకే

" పెద్దల మాట చద్ది మూట" ,అంటారు.

27. ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి నిరుపహతి స్థలము ,ఆత్మకింపగు భోజనం ,ఊయల మంచం ,

ఊహ తెలియంగల లేఖకపంటొకొత్తములు ఉండవలెనని పెద్దన చెప్పాడు.

V. కవి కాలం, రచనాదులను రాయడం : **2X3 = 6**

కాలం: 1 మార్కు

రచనలు: 1 మార్కు

విశేషాంశాలు: 1 మార్కు

మొత్తం: 3 మార్కులు

---

28. రచయిత: శ్రీ దేవులపల్లి రామానుజరావు.

జననం : 26--8--1917 న వరంగల్లు లో జన్మించారు.

రచనలు : పచ్చ తోరణం, నవ్య కవితానీరాజనం, వ్యాసమంజుష

మొదలగునవ .

విశేషాంశాలు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యదర్శిగా చాలా కాలం

పనిచేశారు.

29. కవి : ఎర్రా ప్రెగ్గడ.

కాలం : 14వ శతాబ్దం.

రచనలు : భారతారణ్య పర్వశేషం, రామాయణం, నృసింహ పురాణం,

హరివంశం మొదలగునవి.

బిరుదములు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు.

ఆస్థానం : ప్రోలయ వేమారెడ్డి ఆస్థానం.

VI. పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి గణ విభజన చేసి లక్షణాలను రాయడం: **1X3=3**

	భ	ర	న	భ	భ	ర	వ
	U I I	U I U	I I I	U I I	U I I	U I U	I U
30.	ఆగుమ	టంచుమే	ఘనిన	ధార్బటి	విన్వడ	హర్షభా	వనా

లక్షణములు: 1. పై పాదము నందు భ,ర, న,భ భ ,ర, వ, అను గణములున్నవి.

2. ప్రతి పాదము నందు 20 అక్షరములు గలవు.

3. 1--10 వ అక్షరము యతి స్థానము.

4. ప్రాస నియమము కలదు.

5. పై పాదము " ఉత్పలమాల "కు చెందినది.

VII. అలంకారమును వివరించడం: **1X3= 3**

31. ఉపమేయం : సీత ముఖము.

ఉపమానం : చంద్రబింబము.

ఉపమావాచకం: వలె.

సమాన ధర్మం: అందంగా ఉండుట.

ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను

చెప్పడమైనది కాబట్టి ఇది "ఉపమాలంకారం".

VIII . సామెతను వివరించడం: **1X3= 3**

32. నిర్వచనం: సామెత "సామ్యత " అను పదం నుంచి పుట్టింది.

ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవే సామెతలు. సామెత అనగా

ఒక పిండితార్థాన్ని కొద్ది మాటల్లో చెప్పడం. చెప్పదలచుకున్న

భావాల్ని ,అభిప్రాయాలను ,సంక్షిప్తంగా ,సూటిగా శ్రోతి మనస్సుకు

హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది

మరొకటి లేదు.

ఉదా: సాధనమున పనులు సమకూరు ధరలోన.

వివరణ: సాధన చేస్తే ఎంత కష్టమైనా పని అయినా విజయం సాధించవచ్చును.

(లేదా)

నిర్వచనం: సామెత సామ్యత అను పదం నుంచి పుట్టింది. ఒక జాతి సంస్కృతికి

అద్దం పట్టేవే సామెతలు. సామెత అనగా ఒక పిండి తార్థాన్ని కొద్ది మాటల్లో చెప్పడం.

చెప్పదలుచుకున్న భావాల్ని ,అభిప్రాయాలను ,సంక్షిప్తంగా ,సూటిగా ,శ్రోతి మనస్సుకు

హత్తుకొనేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు.

ఉదా: చిత్తశుద్ధి లేని శివ పూజ లేల !

వివరణ: కల్మషంతో నిండిన మనసుతో ఎటువంటి పూజలు చేసినా ఫలితముండదని

తెలియజేయడం.

IX. సందర్భములను వివరించడం: **6X3 = 18**

పరిచయం: 1 మార్కు

సందర్భం : 1 మార్కు

వివరణ : 1 మార్కు

మొత్తం : 3 మార్కులు

---

33. పరిచయం: ఈ వాక్యము గోనబుద్ధారెడ్డి రచించిన

త్రిజటా స్వప్నం పాఠంలోనిది.

సందర్భం: త్రిజటా రాక్షస స్త్రీలతో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ: తోరణాల సమంహాముతో లంకా పట్టణమంతా

సముద్రంలోకి కూలిపోవటం చూశాను అని తెలుపుటయే

దీని భావం.

34. పరిచయం: ఈ వాక్యము పింగళి సూరన రచించిన విన్నపం

పాఠంలోనిది.

సందర్భం: వజ్ర నాధుడు ఇంద్రునితో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ: మంచివాడుగా నీవు నటిస్తున్నందున తెలుసుకోలేక మొగమాటంతో

నేను ఇలా ఉండిపోయాను. ని ఉత్తుత్తి మర్యాదలు

నాకెందుకు ?అని తెలుపుటయే దీని భావం.

35. పరిచయం: ఈ వాక్యము పిల్లలమర్రి పినవీరభద్రుడు రచించిన

మమకారం పాఠంలోనిది.

సందర్భం: కణ్వుడు శకుంతలతో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ: ఇష్టాగోష్టి సందర్భాలలో ,ఇక్కడి విషయాల ప్రస్తావన చేయక ,

నిత్యం ని భర్త సేవలో మునిగిపోయి, నాకు ఎలా కీర్తి తెస్తావో

అని తెలుపుటయే దీని భావం.

36. పరిచయం: ఈ వాక్యము కల్పనా చావ్లా పాఠంలోనిది.

సందర్భం: కల్పనా చావ్లా జీవిత విశేషాలను పాఠకులకు

తెలుపుతున్న సందర్భంలోనిది.

వివరణ: తారలను తాకాలని ఆమె తహతహ. గ్రహాంతర యానం

ఆమె తపన. తన ఆశయ సాధనకై జీవితకాలమంతా తపస్సు చేసిన

తపస్విని.

37. పరిచయం: ఈ వాక్యము డా. చంద్రశేఖర కంబార పాఠంలోనిది.

సందర్భం: డా. చంద్రశేఖర కంబార గారి సాహితీ ప్రతిభను గురించి

పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.

వివరణ: నాగనూరు మఠంలో కంబార కృష్ణమూర్తి మాస్టారి

అభిమానాన్ని చూరగొన్నాడు. అప్పటినుండి కంబార గారి

జీవితంలో పురోగమనమే గాని తిరోగమనమన్న మాటకు చోటే లేదు.

38. పరిచయం: ఈ వాక్యము డా. అంతటి నరసింహం రచించిన

భువన విజయం పాఠంలోనిది.

సందర్భం: అప్పాజీ శ్రీకృష్ణదేవరాయలు తో పలుకుచున్న

సందర్భంలోనిది.

వివరణ: నాగమ నాయుడు మరలి రాకుండుటచే అతని ప్రవర్తన

అనుమానాస్పదమగునా రాయలు అనగా ఎవరి ఎవరి హృదయంలో

ఏమున్నదో తెలుసుకోవడం కష్టమని తెలుపుటయే దీని భావం.

X . పద్యానికి సారాంశం రాయడం: **1X4 = 4**

39. ఎద్దులు తోలేడివేళ నీవు ఈశ్వర స్వరూపుడివి . విత్తనాలు చల్లునప్పుడు

బ్రహ్మవు, పంట కుప్పలు వేయువేళ మహావిష్ణువు అయిన నీవు ఒక్కడివే

ఆ త్రిమూర్తుల రూపాలను పొందావు.

Xl . పద్యాన్ని రాయడం: **1X4 = 4**

40. భూషలు గావు మర్యులకు భూరిమయాంగద తారాహారముల్

భూషిత కేశ పాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్

భూషలు గావు పూరుషుని భూషితు జేయు భవిత్రవాణి, వా

వాగ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్.

(లేదా)

ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్

నీ కారుణ్యము నీ మహత్వమును నా నేర్పాదిగా నన్నియున్

మీ కుఱ్ఱల్ చదువంగ వర్ణాసితివి తండ్రి !భావ గర్భంబుగా

నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్త చింతామణీ !

XII. ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయడం: **2X4 = 8**

41. అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది.అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను అని చెప్పి దానికి మాట ఇచ్చి పులి అనుమతి తీసుకుని దూడకు పాలు ఇవ్వడానికి వెళ్తుంది.

తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆ నువు తన బిడ్డను పిలిచి ఓ నాయనా ! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు నాకు రుణం తీరిపోయింది. ఇకపై నన్ను ఎప్పుడు గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశ వదులుకో .పొలంలో వంటరిగా తిరగాడవద్దు . ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి పోవద్దు . గుంపులో కలబడవద్దు. నూతల ధరుల్లోను ,లోతైన చోట్లు ,ఎంత లేత గడ్డి ఉన్న ఆశతో దాన్ని మేయడానికి వెళ్లవద్దు. అపాయకరమైన జీవులు ఉన్న నీటిని తాగటానికి వెళ్లకు. తామర తూడులోని దారం, గడ్డిపోచ , దూది

భూమిపై ఎగసిన ధంతి ఎంతో తేలిక . అలాగే తల్లి లేని బిడ్డడన్న చాలా

తేలిక అని హితవచనాలు చెప్పింది.

(లేదా)

అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి

వస్తాను అని చెప్పి దానికి మాటిచ్చి పులి దగ్గర అనుమతి తీసుకొని దూడకు పాలిస్తూ ఇలా

ఆలొచిస్తుంది. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటూడోనని

అనుకొని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి, ఓ నాయనా! నిన్నుకి ఇన్ని రోజులుగా పాలిచ్చి పెంచాను.

ప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను అని చెప్పి దానికి మాటిచ్చి పులి దగ్గర అనుమతి తీసుకొని

దూడకు పాలిస్తూ ఇలా ఆలొచిస్తుంది. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు

ఎలా కష్టాలను ఎదుర్కొంటూడోనని అనుకొని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి, ఓ నాయనా!

నిన్నుకి ఇన్ని రోజులుగా పాలిచ్చి పెంచాను.నీకు నాకు ఈ దినంతో బుణం తీరిపొయింది.

ఇకపై నన్నెప్పుడూ గుర్రకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదులుకో. పాలలో ఒంటరిగా తిరగాడవద్దు.

ఇంటికి లొందరగా రమ్ము. పొయిన గొడవల వెంబడి వెళ్ళవద్దు. గుంపులో దూరి కలబడ వద్దు అని

ఆవు దూడకు కొన్ని హిత మాటలు చెప్పింది.తల్లి మాటలు విని దూడ అమ్మా! ఇది ఏమి?

ఇలా మాట్లాడుతున్నావు అని అడగగా ఆవు తనకు పులికి మధ్య జరిగిన వృత్తాంతాన్ని

దూడకు చెప్పింది. అది విని దూడ బాధ పడి కన్నీటి ధారతో గద్గదా వణికింది. అమ్మా!

నీ వెక్కడికి పొతావు? నన్నువదిలి పులికి ఆహారంగా వెళ్ళావా! సరే నీవు లేని ఈ బ్రతుకు

నాకెందుకు అని వాపొయింది. అప్పుడు ఆవు దూడకు తన చల్లని మాటలతో నచ్చజెప్పి

దూడను అక్కుడే ఉండేలా చేసి, పులికి ఆహారంగా ఆవు అడవికి వెళ్ళింది.

42. గంగలో బడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగములు భీముని

కాటువేసినవి. ఆ కాటు వలన నతని యుదరములోని విషము విరిగి పోయినది. భీముడు బంధములు ద్రెంపుకొన్నాడు. ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతి తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీము నెక్కువగా నాదరించి, సర్వ విషహరమును, బలకరమును నైన రస మొకటి యిచ్చి, త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు.

(లేదా)

ఒకనాడు, వనభోజనోత్సవం ఒకటి కల్పించి, దుర్యోధనుడే స్వయంగా అందరికీ వడ్డించు వినోద ప్రసంగములతో ఉల్లాసము కల్పించుచు, భీముని మంచి మాటలతో నుబ్బించుచు, నూరించుచు, కాలకూటము కలిపిన అన్న మతనికి వడ్డించినాడు . అతడా కంఠముగాభుజించినాడు.విష ప్రభావము వలన మృతుడైనాడు. దుర్యోధనుడతని కాళ్లు చేతులు కట్టించి గంగలో విసిరి వేయించినాడు. భీముడు చావక బ్రతికి వచ్చుట కురుపతి ఈర్ష్యాగ్ని కాజ్యము పోసినట్లయినది. మరి కొన్నాళ్లకు రహస్యముగా మరలఒకమారు భీమునకు దుర్యోధనుడు విషాన్నము పెట్టించినాడు. ఆర్యకదత్త రసమహిమ వలన భీముని గర్భగోళమున విషము హరించి పోయినది.

XIII . అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం:

1X4=4(2+2)

43. అ). భారత జాతీయతను ఉన్నత శిఖరాలకు చేర్చిన రచనలు గడియారం వారి శివ భారతం, రాజశేఖర్ శతావధాని వారి రాణా ప్రతాప సింహ చరిత్ర.

ఆ). జాతీయోద్యమం గురించి రాయప్రోలు నాదు జాతి, నాదు దేశం, నాదు భాష , అని ప్రబోధించారు.

XIV . ఒక దానికి లేఖ రాయడం: **1X5= 5**

44.

స్థలం: దొడ్డబళ్లాపురం,

తేదీ : 10- 2- 2026.

ప్రియమైన స్నేహితురాలు సుజాతకు,

గడచిన జనవరి 26న మా పాఠశాలలో గణతంత్ర రిపబ్లిక్ దినోత్సవం వేడుకలను చాలా బాగా జరుపుకున్నాము. మా విద్యాశాఖ అధికారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించాము. ఆరోజు ఉదయం 8 గంటలకు ముఖ్య అతిథి గారిచే జాతీయ పతాకావిష్కరణ గావించబడింది. రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి చక్కని సందేశం ఇచ్చారు. కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా ఆరోజు గొప్పతనాన్ని గురించి ఉపన్యాసమిచ్చారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు . తరువాత విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

ధన్యవాదములు.

ఇట్లు,

చిరునామా:

ఎం .సుజాత

లొమ్మిదవ తరగతి ,

తెలుగు పాఠశాల,

నెహ్రూ నగర్ ,

గుల్బర్గా , కర్ణాటక

నీ స్నేహితురాలు,

బి .పద్మ

(లేదా)

స్థలం: హుబ్లీ

తేదీ: 20-11-2026

DDPI (డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్) గారికి,

సార్వజనిక శిక్షణ శాఖ కార్యాలయము,

ధార్వాడ జిల్లా.

విషయము: మా పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించవలసిందిగా అభ్యర్థన.

ఆర్యా,

నేను తెలుగు మాధ్యమం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిని. ఈ లేఖ ద్వారా మా పాఠశాలలోని విద్యార్థులందరం ఎదుర్కొంటున్న కొన్ని ప్రాథమిక సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ప్రస్తుతం మా పాఠశాలలో తగినన్ని మౌలిక వసతులు లేకపోవడం వల్ల మా చదువుకు ఎంతో ఆటంకం కలుగుతోంది. ముఖ్యంగా:

* తరగతి గదులలో విద్యార్థులకు సరిపడా బెంచిలు, ఫ్యాన్లు లేవు.

* మాకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం కొరవడింది.

* బాలురు, బాలికలకు సరిపడా ప్రత్యేక శౌచాలయాలు (టాయిలెట్లు) మరియు నీటి సౌకర్యం అందుబాటులో లేవు.

* పాఠశాల గ్రంథాలయానికి మరిన్ని పుస్తకాలు, విద్యార్థుల క్రీడల కొరకు ఆట సామగ్రి అవసరం ఉంది.

కావున, గౌరవనీయులైన DDPI గారు స్పందించి, తగిన చర్యలు తీసుకొని మా పాఠశాలకు వీలైనంత త్వరగా ఈ కనీస సౌకర్యాలను కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

ధన్యవాదములు.

భవదీయురాలు,

సుహాసిని బి

పదవ తరగతి,

తెలుగు మాధ్యమం ఉన్నత పాఠశాల

XV ఒక దానికి వ్యాసము రాయడం : **1 x 5 = 5**

45. గ్రంథాలయాలు.

ఉపోద్ఘాతము :-"గ్రంథము" అనగా "కూర్చబడినది" అని అర్థము. "ఆలయము" అనగా "గృహము" అని అర్థము. గ్రంథములకు నిలయమైన గృహమునే "గ్రంథాలయము" అని అంటారు. పూర్వం మన దేశంలో నలంద, తక్షశిల, ధాన్యకటకము మొదలగు విశ్వవిద్యాలయాలు ఉండేవి. వాటిలో ఆ రోజులలో గొప్ప గొప్ప గ్రంథాలయాలు ఉండేవి. ప్రముఖ సాహితీవేత్తల యొక్క అమూల్యమైన ఉత్తమ రచనలు ఎన్నో ఉండేవి.

ప్రఖ్యాత గ్రంథాలయాలు :-రోమ్ నగరంలో 'వాటికన్' గ్రంథాలయము, మద్రాసులోని 'కన్నెమర' గ్రంథాలయము, తంజావూరులోని 'సరస్వతీ మహల్' గ్రంథాలయాలు ప్రపంచ ప్రఖ్యాతిని పొందినవి.

గ్రంథాలయాలలోని రకములు :-గ్రంథాలయాలు స్థిర, సంచార గ్రంథాలయాలు అని రెండు రకాలు. స్థిర గ్రంథాలయాలు పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంటాయి. మనము గ్రంథాలను అచటనే చదవవలసి ఉంటుంది. సంచార గ్రంథాలయాలు అనునవి ఏదైనా ఒక వాహన సౌకర్యంతో ఇంటింటికి, మారుమూల పల్లెలకు తిరిగి గ్రంథములను స్వయంగా మన చేతికి అందిస్తాయి.

గ్రంథాలయోద్యమము :-ప్రజలలో విజ్ఞాన వ్యాప్తిని కలిగించుటయే ప్రధాన లక్ష్యముగా ఏర్పడినది ఈ గ్రంథాలయోద్యమము. ఈ ఉద్యమ ప్రముఖులుగా శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారిని, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గార్లని పేర్కొనవచ్చును.

లాభాలు :- * దేశంలోని ప్రతి వ్యక్తికి విజ్ఞానం కలిగించడానికి తోడ్పడుతాయి.

* ఆధునిక శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానమును అందించి దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడుతాయి.

* అన్ని వయసుల వారి అభిరుచులకు తగిన గ్రంథాలు లభ్యమౌతాయి.

* గ్రంథ పఠనం జీవిత వికాసానికి తోడ్పడుతుంది.

ముగింపు :-విద్యా విజ్ఞానాభివృద్ధికి, సాంఘిక వికాసానికి, నాగరికత, సంస్కృతుల అభివృద్ధికి తోడ్పడునట్టివై, ఈ గ్రంథాలయాల ప్రగతి దేశ పురోగతి అని అందరూ గ్రహించాలి.

(లేదా)

విద్యార్థులు - క్రమశిక్షణ

నిర్వచనము :- 'విద్' అను ధాతువు నుండి 'విద్య' అను పదం పుట్టింది. విద్య అనగా 'జ్ఞానం' అని అర్థము. అట్టి విద్యను ఆర్జించు వారు విద్యార్థులు. 'క్రమం' అంటే 'వరుస' లేదా 'పద్ధతి' అని అర్థం. 'శిక్షణ' అంటే 'బోధించుట' లేదా 'నేర్పుట'. పిల్లలకు లేదా విద్యార్థులకు తల్లిదండ్రులు గాని, ఉపాధ్యాయులు గాని, శ్రేయోభిలాషులు గాని చక్కని పద్ధతిలో మంచి అలవాట్లను నేర్పించుటను "క్రమశిక్షణ" అని అంటారు.

ఆవశ్యకత :- విద్యా వినయేన శోభతే అని పెద్దలన్నారు. 'వినయం' అనగా క్రమశిక్షణయే అని చెప్పుకోవచ్చును. క్రమశిక్షణ లేని విద్య విద్యార్థి జీవితాన్ని ఎంతో దెబ్బతీస్తుంది. మానవుడు తన ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలన్నా అతనికి ముందుగా కావలసినది ఉత్తమ క్రమశిక్షణ. కనుక అది మనకు అత్యంత ఆవశ్యకము.

ప్రయోజనాలు :-క్రమశిక్షణను పాటించడం వలన మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రమశిక్షణ విద్యార్థిలో ముందుగా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. క్రమశిక్షణ గల విద్యార్థిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఎంతో ఆదరిస్తారు. క్రమశిక్షణ పాటించుట ద్వారా విద్యార్థి తన జీవిత లక్ష్యాన్ని చేరుకుంటాడు. ఎక్కువ విద్యార్జన చేయగలుగుతాడు.

క్రమశిక్షణ పాటించనిచో కలుగు నష్టాలు :- క్రమశిక్షణ లేకుంటే విద్యార్థి తానెంత ప్రగతి సాధించినా అది నిరుపయోగమే అవుతుంది. దురలవాట్లకు గురౌతారు. పది మందిలో చులకనగా చూడబడతాడు. చివరకు విద్యాభ్యాసం కూడా దెబ్బతింటుంది.

ముగింపు :-జీవితంలో ఏ మానవుడు లేదా ఏ విద్యార్థియైనా తాను ప్రయోజకుడిగా కావాలంటే అతనికి కావలసిన అతి ముఖ్య సాధనం క్రమశిక్షణ. కనుక దానిని మనం దైవసమానంగా భావించి, దాని ఆవశ్యకతను మనం పది మందికి చాటుదాం.

క్రమశిక్షణయే ఉన్నతికి మార్గం.